సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

డాబాగార్డెన్స్ : నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, పలువురు ధర్మకర్తలు, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. 30న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో తెలిపారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

గర్భిణులకు మేలు చేసే పోషకాహారం



యూపీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట : గర్భిణులను గుర్తించి వారికి టి.టి. ఇంజెక్షన్లు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం వన్‌టౌన్ యూపీహెచ్‌సీని సందర్శించి అక్కడి సిబ్బంది, వైద్యులతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారు డాక్టర్ల సలహా మేర ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలన్నారు. అనంతరం అపోలో ఆస్పత్రి నిర్వహిస్తున్న కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించి, అక్కడి పేషెంట్లతో మాట్లాడారు. ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నళిని, వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై సమీక్ష



మాట్లాడుతున్న కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

జగదాంబ : ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై 35వ వార్డు 205 సచివాలయంలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు మంగళవారం పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. సచివాలయాల్లో నిద్ర చేసిన తర్వాత ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలపాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాల అందజేత



ఉపకరణాలు అందజేస్తున్న బీజేపీ ఎంపీ జీవీఎల్

డాబాగార్డెన్స్ : దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తెలిపారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు అందజేసే కార్యక్రమం మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. డిసెంబర్ 5 వరకు విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విడతల వారీగా దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దొండపర్తి మండావారి వీధిలోని జీవీఎంసీ కల్యాణ మండపం

నాడు ఎటువంటి శుభకార్యం జరుపుకోవాలన్నా పేదలు వేలకు వేలు వెచ్చించి ప్రైవేట్ కల్యాణ మండపాలను ఆశ్రయించాల్సి వచ్చేది. అది కూడా ముందుగా బుక్ చేసుకుంటేనే అవి దొరికేవి. దీంతో అదనపు ఖర్చు పెరిగి శుభకార్యాలు అనుకున్న స్థాయిలో చేయలేకపోయాం అన్న అసంతృప్తి పేద, మధ్య తరగతి ప్రజల్లో ఉండేది.

నేడు ఇప్పుడు పేదలు కూడా తమ శుభకార్యాలను ప్రభుత్వ సామాజిక భవనాలు, కల్యాణ మండపాల్లో చేసుకుంటున్నారు. దీని వల్ల అదనపు ఖర్చు తగ్గి తమ శుభకార్యాలను మరింత సంతృప్తిగా జరుపుకుంటున్నామని అంటున్నారు. ఇలాంటివి మరిన్ని కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలు, సామాజిక భవనాలు ప్రభుత్వం పలు చోట్ల నిర్మిస్తే బాగుంటుందని ప్రజలు చెబుతున్నారు.



రెల్లివీధి అంబేడ్కర్ కల్యాణ మండపం



39వ వార్డు పాతపోస్టాఫీస్ వద్ద మరమ్మతులు జరుగుతున్న మత్స్యకార సామాజిక భవనం



38వ వార్డు మట్టా వెంకటప్పయ్య వీధిలో విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపం

శుభకార్యం ఏదైనా..

పేదలకు అందుబాటులో నియోజకవర్గంలో గల కల్యాణ మండపాలు
29వ వార్డులో శ్రీరంగపురం కల్యాణ మండపం
30వ వార్డులో తాడివీధి కమ్యూనిటీ భవన్
31వ వార్డు గొల్లలపాలెం సామాజిక భవనం
34వ వార్డు కొబ్బరితోట కల్యాణ మండపం
35వ వార్డులో సైలాడ పైడితల్లినాయుడు కల్యాణ మండపం
36వ వార్డులో గొడారి గోతులు సామాజిక భవనం
37వ వార్డులో అంబేడ్కర్ కల్యాణ మండపం
38వ వార్డు మట్టా వెంకటప్పయ్య వీధిలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవన్
39వ వార్డులో షాదీఖానా ఫెర్రీరోడ్డులో జీవీఎంసీ కల్యాణ మండపం





పెయిందొరపేట హనుమాన్ గుడి నేవల్ క్యాంటీన్ వద్ద రూ.49.98 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే (ఫైల్)

పేదలకు అందుబాటులో సామాజిక భవనాలు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రూ.49.98 లక్షలతో 37వ వార్డు సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ

డాబాగార్డెన్స్ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి విశాఖ మహానగర అభివృద్ధిపై దృష్టి సారించారు. ఇప్పటికే సుందరీకరణకు పెద్ద ఎత్తున చర్యలకు శ్రీకారం చుట్టారు. నగరంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నూతనంగా అనేక కాలనీలు వెలిసాయి. అక్కడ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు జీవీఎంసీ శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా వార్డుల పరిధిలో గల పలు ప్రాంతాల్లో సామాజిక భవనాల ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని వాటిని అభివృద్ధి చేసే దిశగా జీవీఎంసీ ముందడుగు వేస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో గల పలు సామాజిక భవనాలు, జీవీఎంసీ కల్యాణ మండపాలను అభివృద్ధి చేసింది.

అభివృద్ధి దిశగా సామాజిక భవనాలు..

నియోజకవర్గ పరిధిలో జీవీఎంసీకి సంబంధించి పలు కల్యాణ మండపాలు, సామాజిక భవనాలున్నాయి. వీటిలో పేద, మధ్య తరగతి కుటుంబాల వారు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ పరిధిలో గల పలు కల్యాణ మండపాలు, సామాజిక భవనాలను జీవీఎంసీ అభివృద్ధి చేస్తోంది. 29వ వార్డు శ్రీరంగపురం కల్యాణ మండపం, 30వ వార్డులో తాడివీధి కమ్యూనిటీ భవన్, 31వ వార్డు గొల్లలపాలెం సామాజిక భవనం, 34వ వార్డు కొబ్బరితోట వద్ద కల్యాణ మండపం, 35వ వార్డులో సైలాడ పైడితల్లినాయుడు కల్యాణ మండపం, 36వ వార్డు గొడారిగోతుల్లో సామాజిక భవనం, 37వ వార్డులో అంబేడ్కర్ కల్యాణ మండపం, 38వ వార్డు మట్టా వెంకటప్పయ్య వీధిలో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవన్, 39వ వార్డులో షాదీఖానా, ఫెర్రీరోడ్డులో జీవీఎంసీ కల్యాణమండపం.. ఇలా పలు వార్డుల్లో గల జీవీఎంసీ కల్యాణ మండపాలు, సామాజిక భవనాలను జీవీఎంసీ అభివృద్ధి చేస్తోంది.

పెయిందొరపేటలో నూతన సామాజిక భవనం..

మౌలిక వసతుల కల్పనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఇటీవల జోన్–4 పరిధి 37వ వార్డు పెయిందొరపేట హనుమాన్ గుడి నేవల్ క్యాంటీన్ వద్ద రూ.49.98 లక్షలతో ఏర్పాటు చేయనున్న సామాజిక భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

కమ్యూనిటీ భవన్ ఏర్పాటు అభినందనీయం..



మేము ఉండేది మురికివాడ ప్రాంతం. ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల వారు ఎక్కువగా నివసిస్తున్నారు. ఏ శుభకార్యం జరుపుకోవాలన్నా లక్షలు వెచ్చించి ప్రైవేట్ కల్యాణ మండపాల్లో జరుపుకోలేం. తాడివీధిలో కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఇలాంటివి మరిన్ని కమ్యూనిటీ భవనాలు వార్డు పరిధిలో ఏర్పడితే బాగుంటుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సామాజిక భవనాల అవసరం ఎంతో ఉంది.

– కోన శంకర్, తాడివీధి

పేదలకు ఉపయోగకరం..



కమ్యూనిటీ భవనాలు, కల్యాణ మండపాలు, సామాజిక భవనాలు పేదలకు ఎంతో ఉపయోగకరం. గతంలో జీవీఎంసీ కల్యాణ మండపాలు ఉండేవి. ప్రస్తుతం అవి సచివాలయ కార్యాలయాలుగా మారాయి. ప్రభుత్వం స్పందించి కనీసం సచివాలయాల పై అంతస్తుల్లోనైనా కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలి. అలా చేస్తే పేదలకు కొంచెం వెసులుబాటుగా ఉంటుంది.

– సీహెచ్ నాగమణి, మహారాణిపేట

సీఎం జగన్‌తోనే సంక్షేమం

36వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వార్డు నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి



ప్రసాద్‌గార్డెన్స్‌లో జగనన్నే ఎందుకు కావాలో వివరిస్తున్న కనకరెడ్డి

డాబాగార్డెన్స్ : దేశ చరిత్రలోనే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని శతశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారని మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం, 36వ వార్డు అధ్యక్షుడు మాసిపోగు రాజు తెలిపారు. సంక్షేమానికి చిరునామాగా నిలిచిన జగనే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. జీవీఎంసీ 36వ వార్డు పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించి జెండా ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతి గడపకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారన్నారు. ఈ సంక్షేమ పాలన సాగాలని.. రాష్ట్రానికి మళ్ళీ జగనే కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో సనపల రవీంద్రభరత్, కాకి పద్మ, మణి, పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

27వ వార్డులో..

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు పార్టీ అధ్యక్షుడు, ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం దొండపర్తి–1 (142) సచివాలయం పరిధిలో జరిగింది. ముఖ్య అతిథిగా మండల ప్రెసిడెంట్ బాపూ ఆనంద్ పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాల బోర్డును ఆవిష్కరించి జెండా ఎగరేశారు. అనంతరం లబ్ధిదారులకు కిట్లు అందించారు. కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డులో వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి జగనన్నే ఎందుకు కావాలని ప్రజలకు వివరిస్తుంటే వారి నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ సిటీ సెక్రటరీ ఆదివిష్ణు, అబ్బిరెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంస్కరణవాది పూలే



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న గోపి, నాగభూషణం తదితరులు



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న రామన్నపాత్రుడు తదితరులు

అల్లిపురం : బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల స్థాపించిన గొప్ప సంస్కరణవాది జ్యోతిరావుపూలే అని 33వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం జీవీఎంసీ ఎంజీఎం హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణంతో కలిసి పూలేకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ కిరణ్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్ : జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని ఏపీ స్టేట్ అయ్యారక బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు కంట్రెడ్డి రామన్నపాత్రుడు ఎండాడలో గల బ్లైండ్ స్కూల్లో అంధ విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ముందుగా పూలే చిత్రపటానికి పలువురు బీసీ సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రామ్మోహన్, నడింపల్లి కృష్ణంరాజు, కొటాన రాము, బోని శివరామకృష్ణ, అప్పన్న, మారుతీప్రసాద్, యువశ్రీ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలకు వారసుడు సీఎం జగన్..

జ్యోతిరావు పూలే ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారసుడుగా కొనసాగిస్తున్నారని రాష్ట్ర అయ్యారుకుల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంట్రెడ్డి రామన్నపాత్రుడు అన్నారు. మహాత్మా జ్యోతిరావు వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సేవా కార్యక్రమాల్లో ఆయన వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోటాన రాము, కొండమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ..

మహారాణిపేట : జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా 29వ వార్డు అమెరికన్ ఆస్పత్రి సమీపంలో ఉన్న ఓల్డ్ ఏజ్ హోంలో మంగళవారం కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డులో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఘనంగా నిర్వహించారు. మంగళవారం వార్డు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జేసీఎస్ ఇన్‌చార్జి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



అంధ పాఠశాలలో జ్యోతిరావుపూలే వర్ధంతి జరుపుతున్న దృశ్యం



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నారాయణరావు



పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విల్లూరి

బ్యాంకింగ్ రంగంలో విస్తృత అవకాశాలు

డాబాగార్డెన్స్ : బ్యాంకింగ్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా యువతరానికి మరింతగా అవకాశాలు మెరుగుపడ్డాయని ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ నాగ ప్రవీణ్ తెలిపారు. నగరంలోని ఏవీఎన్ కళాశాలలో ఈబాట్ ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్‌నెస్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, మోసాలు అరికట్టేందుకు ఎప్పటికప్పుడు ఆర్బీఐ అప్రమత్తమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు, ఎన్. మధుసూదన్, డాక్టర్ అర్చన, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి

అల్లిపురం : వేంకటేశ్వరమెట్ట, శ్రీ వేంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం పసుమర్తి వెంకటరమణ మాస్టారు ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్యం, జానపద నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాకారులను గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు సత్కరించారు.



ప్రదర్శనతో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య కళాకారులు

కొనసాగుతున్న పుస్తక మహోత్సవం



వ్యక్తిత్వ వికాస గ్రంథం ఆవిష్కరిస్తున్న అతిథులు

మహారాణిపేట : విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవం సందర్భంగా టర్నర్ సత్రంలో సరియైన ఉచ్చారణ.. వ్యక్తిత్వ వికాస గ్రంథం ఆవిష్కరణ మంగళవారం సాయంత్రం జరిగింది. ఏయూ విశ్రాంత ఆచార్యులు డి.వి.సూర్యారావు, ఆచార్య వెలమల సిమ్మన్న, మేడా మస్తాన్‌రెడ్డి, ఉప్పల అప్పలరాజు చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. వివిధ రచయితల కథలపై డాక్టర్ నిర్మలాదేవి, బి.రాధారాణి, సన్యాసిరావు, సర్వేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. విశాఖ రచయితల సంఘం అధ్యక్షుడు అడపా రామకృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సత్తి లలితారెడ్డి, సత్తి సునీల్, మధూసూదన్, బండి సత్యనారాయణ, శ్యాంసుందర్, పి.ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల కవచధారి యోగ సిద్ధాంజనేయుడు

మురళీనగర్: సూర్యానగర్–2 జాతీయ రహదారిని ఆనుకుని కొలువుదీరిన యోగసిద్ధాంజనేయుడికి మంగళవారం కార్తీక మాస పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరవిల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం యోగసిద్ధాంజనేయుడిని ముత్యాల కవచధారిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు సామూహిక సుందరాకాండ పారాయణం చేశారు. ఈ కార్యక్రమమంలో ఆలయ వ్యవస్థాపకుడు పి.సుబ్బరాజు దంపతులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి

మహారాణిపేట : ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ డైరెక్టర్ (ఆర్‌డీ) డాక్టర్ బి.సుజాత అన్నారు. మంగళవారం రేసవానిపాలెంలోని కార్యాలయంలో పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ స్థాయిలో అన్ని కార్యక్రమాల అమలు, మాస్ మీడియా సెక్షన్ కార్యకలాపాలు, ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేశారు. అనంతరం మీడియా విస్తరణ అధికారులకు పలు సూచనలు జేశారు. బి.నాగేశ్వరరావు, వి.చినతల్లి, ఎం.వెంకటేశ్వర్లు, ఓ.రవికుమార్, వి.సన్యాసిరావు, పి.శివరామకృష్ణ తదితరులు తమ జిల్లా కార్యక్రమాల గురించి తెలిపారు.

మధురం.. కర్ణాటక వాయిద్య కచేరీ

మద్దిలపాలెం : విశాఖ మ్యూజిక్ అకాడమీ 54వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం చెన్నైకి చెందిన కర్ణాటక వాయిద్య కచేరీ సుమధురంగా సాగింది. ఈ కచేరీలో మాండోలిన్‌పై రాజేష్, వయోలిన్‌పై వి.వి.శ్రీనివాసరావు, మృదంగంపై డాక్టర్ సతీష్‌కుమార్, ఘటంపై ఎస్.కార్తీక్ సహకారం అందించి సంగీత ప్రియులను ఓలలాడించారు.

బోధ వ్యాధి గుర్తింపునకు రక్తపూతల సేకరణ



అక్కయ్యపాలెంలో రక్తపూతలు సేకరిస్తున్న సిబ్బంది

సీతంపేట : బోధ వ్యాధిని గుర్తించేందుకు జిల్లా మలేరియా నివారణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రక్తపూతలు సేకరించారు. జిల్లా మలేరియా నివారణ విభాగం అధికారి ఎం.తులసి ఆధ్వర్యంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు నగేష్ పట్నాయిక్, శేషుబాబు, సిబ్బంది అక్కయ్యపాలెం, చిన్నూరు, నర్సింహనగర్, తాటిచెట్లపాలెంలో రక్తపూతలు సేకరించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి నగేష్ మాట్లాడుతూ బోధ వ్యాధి కారక క్రిమిని గుర్తించాలంటే రాత్రి వేళల్లో రక్త పూతలు సేకరించి, పరీక్షించాలన్నారు. ఈ ప్రక్రియ ద్వారా గుర్తించిన రోగులకు ఉచితంగా మందులు అందించి చికిత్స చేయనున్నామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పి.వై.ఎస్.రత్నం, బర్రె కుమార్, సత్యానంద్, రామినాయుడు, సతీష్, కుమార్, మహన్‌దాదా, రవికుమార్ పాల్గొన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ సౌత్
7997958342, 9912440606

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ సౌత్
9010810033, 7075989701
Office mail : sakshiadvtvsp@gmail.com